# షట్పదీ స్తోత్రమ్

అవినయ మపనయ విష్ణో!
దమయ మన శ్శమయ విషయమృగతృష్ణాం।
భూతదయాం విస్తారయ
తారయ సంసార సాగరతః ॥ 1

*ఓ విష్ణుమూర్తి ! నాలోని అవినయమును పారద్రోలుము. నా మనసును నియంత్రిం చుము. శబ్దాది విషయములందు భ్రాంతిని నాకు తొలగింపుము. భూతదయను పెంచు ము. భవసాగరమునుండి మమ్ము దాటించుము.*

దివ్యధునీ మకరందే పరిమళపరిభోగ సచ్చిదానందే।
శ్రీపతిపదారవిందే భవభయఖేదచ్ఛిదే వందే ॥ 2

*శ్రీపతి చరణములే కమలములు. ఆకాశగంగయే మకరందము. సచ్చిదానందములే పరిమళము. భవభయదుఃఖమును పోగొట్టు ఆ శ్రీపాదములకు శతకోటి వందనములు.*

సత్యపి భేదాపగమే నాథ! తవాహం న మామకీనస్త్వం ।
సాముద్రో హి తరంగః క్వచన సముద్రో న తారంగః ॥ 3

*నాథా! నీకు నాకు భేదములేకున్నను, నేను నీవాడను కాని నీవు నావాడవు కావు. తరంగము సముద్రము నకు చెందినది అంటారేకాని సముద్రము తరంగమునకు చెందినది అని అనరు కదా!*

ఉద్ధృతనగ! నగభిదనుజ! దనుజకులా2మిత్ర! మిత్రశశిదృష్టే!
దృష్టే భవతి ప్రభవతి న భవతి కిం భవతిరస్కారః॥ 4

*గోవర్ధనము నెత్తిన వాడా! కొండలను గుండచేయువాని సోదరుడా! రాక్షసకులమునకు శత్రువా! సూర్యచంద్రులను నేత్రములుగా కలవాడా! సృష్టికంతకు కారణమైన నీ దృష్టి నాకు సంసారముపై మోహమును ఎందుకు పోగొట్టలేదు?*

మత్స్యాదిభిరవతారైరవతారవతావతా వసుధాం ।

పరమేశ్వర! పరిపాల్యో భవతా భవతాపభీతోఽహం॥ 5

*పరమేశ్వరా! మత్స్యకూర్మమొదలైన అవతారములెత్తి సమస్త భూమండలమును పాలించినవాడా! భవతాపభీతినొందిన నన్ను కడతేర్చుము స్వామీ!*

దామోదర! గుణమందిర! సుందరవదనారవింద గోవింద!
భవజలధి మథన మంధర! పరమం దరమపనయ త్వం మే॥ 6

*వనమాల ఉదరమున ధరించినవాడా! గుణమందిర! సుందరవదనారవిందా! గోవిందా! సంసార సముద్రమును మథించే మంధరపర్వతమువంటివాడా! పరమును నాకు కొద్దిగా ప్రసాదించుము స్వామీ!*

నారాయణ! కరుణామయ! శరణం కరవాణి తావకౌ చరణౌ,
ఇతి షట్పదీ మదీయే వదనసరోజే సదా వసతు. 7

*నారాయణా! కరుణామయా! నీ కమలచరణములకు శరణు! ఈ ఆరు శ్లోకములు నా ముఖారవిందమున సదా నిలుచు గాక!*

ఇతి శ్రీ శంకరాచార్యకృత షట్పదీస్తోత్రం సంపూర్ణమ్ ।